వేసవి సెలవుల్లో జనగణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేయాలి

- ఎంఈవో సురేశ్‌కు పీఆర్టీయూ నాయకుల వినతి

2 లో

సంగారెడ్డి మెదక్

ఆదివారం 01 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:08

కక్షిదారులకి సత్వరమే న్యాయం అందాలి

- తెలంగాణ రాష్ట్ర గౌరవ హై కోర్టు జర్జి గాడి ప్రవీణ్ కుమార్

అక్టోబర్ 31 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి (నర్సాపూర్):

కక్షిదారులకి సత్వరమే న్యాయం అందలనీ తెలంగాణ రాష్ట్ర గౌరవ హై కోర్టు జర్జి ప్రవీణ్ కుమార్ అన్నారు.శనివారం నర్సాపూర్ లో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నర్సాపూర్ కోర్టు ప్రాంగణానికి చేరుకున్న గౌ హై కోర్టు జర్జి కి పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.కోర్టు ప్రాంగణంలో గౌ హై కోర్టు జర్జి మొక్కను నాటి ,నీటిని పోశారు . అనంతరం కోర్టు ప్రాంగణంలో సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గౌ; హై కోర్టు జర్జి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... కక్షిదారులకి సత్వరమే న్యాయం అందాలన్నారు న్యాయవాది వృత్తిలో ఉన్న న్యాయవాదులందరూ ఈ ధర్మాన్ని పాటించి, అన్యాయాన్ని సహించొద్దన్నారు. బారసోసియేషన్, బెంచ్ అన్నదమ్ముల అనుబంధాన్ని కొనసాగించాలన్నారు. డ్రైవర్లు డ్రెస్ కోడ్ను పాటించి, క్రమశిక్షణగా మెదగాలన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని, జీవితంలో అమ్మను మించిన గురువు లేరన్నారు. కక్షిదారుల సమస్యలన్నీ సామరస్యంగా పరిష్కరించాలని నిష్పక్షంగా న్యాయం చేయాలన్నారు.

మిగతా 2 లో

మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి

ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- నషా ముక్త్ భారత్ అభి

- యాన్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్

అక్టోబర్ 31 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు, విద్యార్థుల విద్యాభ్యాసం, కుటుంబ వ్యవస్థ మరియు సమాజంపై తీవ్ర దుష్ప్రభావాలు కలుగుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలనిసూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై కఠిన నిఘా ఏర్పాటు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

మిగతా 2 లో

భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

- జహీరాబాద్,లో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన
- మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్

జహీరాబాద్ అక్టోబర్ 31(ప్రజా జ్యోతి న్యూస్)

జహీరాబాద్ పట్టణంలో భారత మాజీ ప్రధానమంత్రి, భారత రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్న ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహానికి జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ యూనుస్ ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను, ఆమె చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. భారత దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో ఆమె కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రజాసేవ, దేశాభి వృద్ధి, జాతీయ సమైక్యత పట్ల ఆమెచూపిన నిబద్ధత భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. దేశం కోసం ఆమె చేసిన సేవలు, అందించిన నాయకత్వం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ ఆశయాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని

పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షులు కండెం నర్సింలు , కౌన్సిలర్లు జహంగీర్, జమీలుద్దీన్, మహేష్, జైనాఅక్రమ్, జాఫర్, వకీల్ చౌవన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జైరాజ్, మోతీరాం, ఇస్మాయిల్, అయూబ్, శ్రీనివాస్ నాయక్, మొయిజ్, నవీద్ తదితరులు పాల్గొన్నారు.

తారా కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి, ప్రజాజ్యోతి ప్రతినిధి:

సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు బోధించేందుకు వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం. ప్రవీణ్ తెలిపారు. కళాశాలలో బీబీఏ విభాగంలో ఒక పోస్టు, ఇంగ్లీష్ విభాగంలో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు.సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు ఉంటే సరిపోతుందని తెలిపారు. బోధన అనుభవం కలిగినవారితో పాటు నెట్, స్లెట్, పీహెచ్‌డీ అర్హతలు ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వివరించారు.అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 2వ తేదీన తారా ప్రభుత్వ కళాశాలలో నిర్వహించే డెమో మరియు ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు వాటి జిరాక్స్ ప్రతుల ఒక సెట్‌ను వెంట తీసుకురావాలని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం. ప్రవీణ్ తెలిపారు.

కక్షిదారులకి సత్వరమే న్యాయం అందాలి

మొదటిపేజీ తరువాయి

ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి మెదక్ జిల్లా న్యాయమూర్తి నీలిమ మాట్లాడుతూ.. నర్సాపూర్ పరిసర ప్రాంత ప్రజలకు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయడం ద్వారా సత్వర న్యాయంజరుగుతుందన్నారు. జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి త్రాగునీటి ఇబ్బంది తీర్చాలని, కక్షిదారులకు మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా అతి తక్కువ ధరలో భోజనం ఏర్పాటు చేయించాలని జిల్లా కలెక్టర్ కు వివరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర గౌరవ హైకోర్టు జడ్జి ప్రవీణ్ కుమార్ ను జిల్లా జడ్జీలు, బారసోసియేషన్ సభ్యులు మెమెంటో అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో .జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ , ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, శుభవల్లి అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి మెదక్, రూబీనా ఫాతిమా సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అతరిటీ మెదక్ , శ్రీ సాయి ప్రభాకర్ మెదక్ మొబైల్ కోర్ట్, సుచరిత జూనియర్ సివిల్ జడ్జి అల్లదుర్గ, ఎం.హేమలత జూనియర్ సివిల్ జడ్జి నర్సాపూర్ ,బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ,బార్ మెంబర్స్ , వివిధ అడ్వకేట్ బార్ అసోసియేషన్స్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి

పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలలనీ, మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి అవసరమైన వైద్య సేవలు, కౌన్సెలింగ్ మరియు పునరావాస సహాయం అందించాలన్నారు. పిల్లలు, కౌమారదశ యువతలో మాదకద్రవ్యాల వినియోగం పట్ల అవగాహన కల్పించాలినీ,ప్రతి శాఖ తన పరిధిలో చేపట్టిన కార్యక్రమాల పురోగతిని సమీక్షించి, నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్య సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ అహ్మద్ ,మున్సిపల్ కమీషనర్ నవీన్ డి సి ఆర్ బి డి ఎస్ పి వెంకటేశ్వర రావు, డి ఎం హెచ్ ఓ జ్ఞానేశ్వర్, డిఇఓ మాధవి, శ్రీనివాస్ రావు ఏ డి, డిఇఓ, సిడిపిఓలు, హుస్సేన్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్, ఏ ఆర్ ఈ ఎస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిది సునీత రాకేష్ ఐ ఆర్ సి ఏ విజన్ ఎన్జీవో ప్రతినిధి ఆభరణ తదితరులు పాల్గొన్నారు.

వేసవి సెలవుల్లో జనగణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేయాలి

మొదటిపేజీ తరువాయి

కల్హేర్, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి:

2026 వేసవి సెలవుల్లో జనగణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు తగిన ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని కోరుతూ పీఆర్టీయూ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి (ఎంఈవో) సురేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేసవి సెలవుల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు నిబంధనల ప్రకారం ఆర్జిత సెలవులు మంజూరు చేయాల్సిన అవసరాన్ని ఎంఈవోకు వివరించారు. ఉపాధ్యాయుల సమస్యను పరిశీలించి, తగిన ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

దేశ ఐక్యత, సమగ్రత, భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - అదనపు కలెక్టర్ నగేష్

అక్టోబర్ 31 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :
సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలు, స్పూర్తితో దేశ ఐక్యత, సమగ్రత, భద్రత పరిరక్షణకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ .మాట్లాడుతూ, దేశ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు,కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడల శాఖ అధికారి రమేష్ , ఏ,వోయూనస్ , సంబంధితఅధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

మెదక్ సి.ఎస్.ఐ కేథడ్రల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

- ఎన్ హెచ్ ఎం నర్సింగ్ సిబ్బంది ధర్నాకు తెలంగాణ రక్షణ సేన మద్దతు: దండె అపర్ణ

అక్టోబర్ 31 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :
మెదక్ జిల్లా కేంద్రంలో తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) నర్సింగ్ సిబ్బంది చేపట్టిన ధర్నాకు తెలంగాణ రక్షణ సేన పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దండె అపర్ణ గారు హాజరై, తమ పార్టీ తరఫున పూర్తి మద్దతు ప్రకటించారు. దండె అపర్ణ ముందుగా ప్రసిద్ధ సి.ఎస్.ఐ కేథడ్రాల్ (సి ఎస్ ఐ) చర్చిని దర్శించుకున్నారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం, ఆమె నేరుగా నర్సింగ్ సిబ్బంది నిరసన తెలుపుతున్న ధర్నా శిబిరానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా దండె అపర్ణ గారు మాట్లాడుతూ, రాత్రి పగలు అనక ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నఎన్‌హెచ్‌ఎం(ఎన్ హెచ్ ఎం)నర్సింగ్ సిబ్బంది పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నర్సింగ్ అధికారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎన్‌హెచ్‌ఎం(ఎన్ హెచ్ ఎం)నర్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, సిబ్బంది మరియు తెలంగాణ రక్షణ సేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పటేల్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా మెదక్‌లో రన్ ఫర్ యూనిటీ
- 2కే రన్‌ను ప్రారంభించి, స్వయంగా పాల్గొన్న అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

అక్టోబర్ 31 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :
దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, రాష్ట్రీయ ఏక్తా దివస్ సందర్భంగా శనివారం మెదక్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌ను ఆయన జెండా ఊపి ప్రారంభించి స్వయంగా పాల్గొన్నారు. బోధన్ చౌరస్తా నుంచి రాందాస్ చౌరస్తా వరకు రన్ కొనసాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1875 అక్టోబర్ 31న గుజరాత్‌లో జన్మించిన పటేల్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, స్వతంత్ర భారత తొలి ఉప ప్రధానిగా, హోంమంత్రిగా విశేష సేవలందించారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం అనంతరం 560కి పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి జాతీయ సమైక్యతకు బలమైన పునాది వేశారని తెలిపారు. ఆయన దూరదృష్టి, దృఢ సంకల్పం, నాయకత్వం నేటి తరానికి ఆదర్శమన్నారు.భాష, మతం, ప్రాంతాలకు అతీతంగా భారతీయులమనే భావనతో ఐకమత్యంగా మెలగాలని, యువత దేశభక్తి, క్రమశిక్షణ, సోదరభావాన్ని అలవర్చుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డీఎస్పీ రంగనాథ్, సీఐలు మహేష్, కృష్ణమూర్తి, ఆర్ఐలు రామకృష్ణ, శైలేందర్, ఎస్సైలు, అగ్నివీర్ అభ్యర్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో ఏకైక కరువు మండలం గా మనోహరాబాద్ ముఖ్య ప్రణాళిక అధికారి -సురేష్

అక్టోబర్ 31 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :
మెదక్‌లో కరువు పీడిత ఏకైక మండలంగా మనోహరాబాద్ అనిముఖ్య ప్రణాళిక అధికారి సురేష్ స్పష్టం చేశారు.జిల్లా - కరువు నివేదిక వివరాలు ప్రకారం రాష్ట్రాల్లోని కరువు పర్యవేక్షణ సెల్‌లు క్రమం తప్పకుండా డేటాను పర్యవేక్షించి, సూచికల ఆధారంగా కరువును నిర్ధారిస్తాయనీ ,కరువును నిర్ణయించడానికి వర్షపాత వ్యత్యాసం , పొడి కాలం (సాధారణంగా 4 వారాల స్వల్ప కాలం (తేలికపాటి నేల విషయంలో 3 వారాల వరకు)) తప్పనిసరి సూచికలు. 01.06.2026 నుండి 30.09.2026 వరకు గల కాలానికి, ఖరీఫ్ 2026 సీజన్‌కు సంబంధించి మెదక్ జిల్లా యొక్క మండలాల వారీ పొడి కాలం నివేదికను పరిశీలించడం జరిగిందన్నారు.ఈ నివేదికలో జిల్లాలోని మొత్తం 21 మండలాలకు సంబంధించిన వివరాలు ఉన్నాయి.నివేదికలోని "మొత్తం కరువు కాలాలు" కాలమ్ ప్రకారం:మనోహరాబాద్ మండలంలో ఒక పొడి వాతావరణం నమోదైంది.మిగిలిన 20 మండలాల్లో సున్నా పొడి కాలాలు నమోదయ్యాయి.దీని ప్రకారం, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వర్షాభావ నివేదిక ప్రకారం, నివేదిత కాలంలో మనోహరాబాద్ మండలంలో ఒక వర్షాభావం నమోదైంది, అయితే మిగిలిన 20 మండలాల్లో వర్షాభావం నమోదు కాలేదు. అందువల్ల, సంబంధిత అధికార యంత్రాంగం మనోహరాబాద్ ను కరువు పీడిత మండలంగా ప్రకటించిందని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సురేష్ శనివారం ఒక ప్రకటలో తెలిపారు.



మంత్రాలు, చేతబడి కేవలం మూఢనమ్మకాలు. టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్,

టేక్మాల్ అక్టోబర్31: ప్రజా జ్యోతి.

ఆధునిక సమాజంలో సైన్స్ మరియు సాంకేతిక పరిజ్ఞానం నిమిషనిమిషానికి అభివృద్ధి చెందుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మంత్రాలు, చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలను విశ్వసించడం శోచనీయమని టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ అన్నారు.మెదక్ జిల్లా ఎస్పీ డి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు టేక్మాల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎల్లుపేట గ్రామంలో మూఢనమ్మకాల నిర్మూలనపై శుక్రవారం రాత్రి ఏల్లుపేట గ్రామంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సాంఘిక సమానత్వ సేవా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ తో కలిసి ఎస్సై ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై అరవింద్ కుమార్ గ్రామీణ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... దొంగ స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని, భయాన్ని ఆసరాగా చేసుకుని ఆర్థికంగా దోచుకుంటున్నారని హెచ్చరించారు. ఇటీవల గ్రామంలో

కన్నతల్లిని కొడుకు హత్య చేయడం లాంటి సంఘటనలు అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుతోనే సమాజ వికాసం, దేశ అభివృద్ధి సాధ్యమవుతాయని, ప్రతి ఒక్కరూ సైన్స్ విజ్ఞానాన్ని పెంచుకొని మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం ఉప్పులేటి నరేష్ నిర్వహించిన 'సైన్స్ మ్యాజిక్ షో' గ్రామీణ ప్రజలను ఎంతగానో ఆలోజింపజేసింది. బాబాలు చేసే విన్యాసాల వెనుక ఉన్న శాస్త్రీయ రహస్యాలను ఆయన ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించారు. ఇసుక నుండి నాణాలు తీయడం, విద్యార్థి చేతిపై కిరోసిన్‌తో మంటలు రేపడం, నోటి నుంచి మంటలు తెప్పించడం, పచ్చి వేపాకులపై నీటి ద్వారా మంటలు లేపడం, నాలుకకు ఇనుప చువ్వ గుచ్చుకోవడం లాంటి ప్రదర్శనలు చేసి, ఇవన్నీ కేవలం రసాయన చర్యలు మరియు ట్రిక్స్ మాత్రమేనని నిరూపించారు. పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్, ఇషాక్ తదితరులు మూఢనమ్మకాలపై చైతన్యవంతమైన పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీరియస్ నాయకులు నర్సింహా రెడ్డి, ఉప సర్పంచ్ కుమ్మరి లక్ష్మయ్య, వార్డు సభ్యులు కె. కమలాకర్, పెద్ద దర్శనం బాలమల్లేష్, నత్తి అశోక్, కె. లక్ష్మి, గంగోల లక్ష్మి, జక్కుల పోచయ్య, షేక్ బేగం జాన్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేరస్తులకు తొందరగా శిక్ష లు పడేలా చర్యలు -వదిన విక్రాంత్ కుమార్ సింగ్

నేరస్థులకు త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలిఎస్ హెచ్ ఓ లు, కోర్టు సీడీఓలతో సమీక్షా సమావేశం నిర్వహించిన మెదక్ జిల్లా అదనపు ఎస్పీ. విక్రాంత్ కుమార్ సింగ్ కోర్టు కేసుల విచారణను

వేగవంతం చేసి, నేరస్థులకు త్వరితగతిన శిక్షలు పడేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లతో (సీడీఓలు) ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించారు. సమన్లు, వారెంట్ల అమలులో జాప్యం జరగకుండా చూడాలని, సాక్షులను సకాలంలో కోర్టులకు హాజరుపరచాలని ఆదేశించారు. ఎస్‌హెచ్‌ఓలు కేసుల పురోగతిని స్వయంగా పర్యవేక్షిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.తీవ్రమైన నేరాల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా పక్కా సాక్ష్యాధారాలను సేకరించి కోర్టులో సమర్పించాలని సూచించారు. విధి నిర్వహణలో జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ పోలీసు శాఖపై ప్రజల్లో మరింత నమ్మకం పెంచాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డీసీఆర్బీ డీఎస్పీ వెంకటేశ్వరావు, డీసీఆర్బీ సీఐ జార్జ్, సీఐ మహేష్, ఎస్ఐలు, కోర్టు సీడీఓలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

షీ టీమ్స్ నిఘా.. 75 మందికి కౌన్సెలింగ్

- అక్టోబర్‌లో 54 అవగాహన కార్యక్రమాలు..
- 2 ఈ-పెట్టి కేసులు నమోదు
- వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నా యని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. మెదక్, తూప్రాన్ పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో సంబంధిత డీఎస్పీల పర్యవేక్షణలో షీ టీమ్స్ పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.అక్టోబర్ నెలలో జిల్లావ్యాప్తంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో మహిళలు, బాలికల భద్రత, వేధింపుల నివారణ, సైబర్ నేరాలపై 54 అవగాహనకార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. మహిళలను వేధిస్తున్న 75 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడంతో పాటు, 2 ఈ-పెట్టి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మహిళలను వేధించడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, సోషల్ మీడియా ద్వారా ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. మహిళలు, బాలికలు ఎలాంటి భయం లేకుండా తమకు ఎదురయ్యే వేధింపులపై షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు

కల్హేర్‌లో నవంబర్ 2న ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక

16వ విడత సామాజిక తనిఖీ నివేదికపై బహిరంగ విచారణ

కల్హేర్, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి:

కల్హేర్ మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను నవంబర్ 2వ తేదీన నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు.2025 ఏప్రిల్ 1 నుంచి 2026 మార్చి 31 వరకు మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ బృందం అక్టోబర్ 24 నుంచి నవంబర్ 1 వరకు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీలకు సంబంధించిన తుది నివేదికను ప్రజల సమక్షంలో సమర్పించి, అభ్యంతరాలు, ఫిర్యాదులపై విచారణ చేపట్టనున్నారు.ఈ మేరకు నవంబర్ 2న ఉదయం 10.30 గంటలకు కల్హేర్ మండల పరిషత్ కార్యాలయం (రైతు వేదిక)లో ప్రజావేదిక నిర్వహించనున్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు కోరారు.

చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గాదె ప్రవీణ్ కుమార్

- పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ నిర్వాహకులు

శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 31:

శివ్వంపేట మండల పరిధిలోని చాకరిమెట్ల గ్రామ శివారులో వెలసిన స్వయంభూ శ్రీ సహకార ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గాదె ప్రవీణ్ కుమార్ శనివారం దర్శించుకున్నారు.ఆయనతో పాటు మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ,జిల్లా న్యాయమూర్తి సుచరిత,నర్సాపూర్ బార్ అసోసియేషన్ సభ్యులు,ఆర్డీవో రామకృష్ణ,తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్,నర్సాపూర్,తూప్రాన్ సీఐలు,శివ్వంపేట ఎస్సైలు ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఈఓ సారా శ్రీనివాస్,దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ బి.ఆంజనేయ శర్మ,అర్చకులు హైకోర్టు న్యాయమూర్తికి పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆలయ విశిష్టత,చారిత్రక నేపథ్యం,దేవస్థానంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల వివరాలను ఆయనకు తెలియజేశారు.అనంతరం అర్చకులు ప్రత్యేక అర్చనలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవదత్త శర్మ, దేవీ శర్మ,ప్రభురాజ్ శర్మ,రమేష్ పంతులు,జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే లక్ష్యంగా మెగా వైద్య శిబిరం

ఉచిత వైద్య సేవలకు ప్రజల నుంచి భారీ స్పందన

శ్రీ మహాలక్ష్మి ఆసుపత్రి చైర్మన్ కొమరిశెట్టి నరేంద్ర గుప్తా

వెల్దుర్తి (ప్రజాజ్యోతి), అక్టోబర్ 31:

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో వెల్దుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శ్రీ మహాలక్ష్మి ఆసుపత్రి సౌజన్యంతో కొంపల్లి శ్రీ మీరు

ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ శిబిరానికి 400 మందికి పైగా ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దండెం ఆదర్శ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. శిబిరం నిర్వహణకు కృషి చేసిన శ్రీ మహాలక్ష్మి ఆసుపత్రి చైర్మన్ కొమరిశెట్టి నరేంద్ర గుప్తా, డాక్టర్ జి. శ్రీకాంత్‌తో పాటు శ్రీ మీరు ఆసుపత్రి వైద్య బృందాన్ని అభినందించారు.శిబిరంలో గుండె సంబంధిత సమస్యలున్న వారికి ఈసీజీ పరీక్షలు, మధుమేహ బాధితులకు షుగర్ పరీక్షలు నిర్వహించి వైద్యులు తగిన సూచనలు, సలహాలు అందించారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, మారుమూల ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు శ్రీ మహాలక్ష్మి ఆసుపత్రి చైర్మన్ నరేంద్ర గుప్తా తెలిపారు. రానున్న రోజుల్లోనూ ప్రజోపయోగ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీఈఓ అవినాష్ గౌడ్, వైద్యులు కస్తూరి, విశాల, చరణ్ కుమార్, శ్రీకాంత్, జనరల్ మేనేజర్ బండ నర్సింలు, మేనేజర్ మల్యాద్రి, శ్రీ మీరు ఆసుపత్రి సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బాలలకు చట్టాలపై అవగాహన సదస్సు

- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి.కవిత దేవి

జహీరాబాద్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి న్యూస్)

సురక్ష బచపన్ అభియాన్ లో భాగంగా బాలలకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవిత దేవి నాలాందా పాఠశాలలో మరియు హీరా పాఠశాలలో, సంఘ మిత్ర స్కూల్ లో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి బ్లెస్సి నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన చట్టాలపై వివరించారు. న్యాయ మూర్తులు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, చదువుపై శ్రద్ధ వహించి చక్కగా చదువుకోవాలని, పెద్దలను తోటివారిని గౌరవించాలని, చదువుతో పాటు సాధారణ చట్టాలపై అవగాహన పెంపొందించుకో వాలని అన్నారు. బాలికల పట్ల, మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించిన వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియ జేశారు. విద్యార్థినులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ప్రతి విద్యార్థి ఒక లక్షాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష సాధనకు ఉపాధ్యాయుల సహకారం తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించా లని సూచించారు. ఎలాంటి వ్యసనాలకు లోను కాకుండా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థి నులు సెక్సువల్ ఆఫెన్సెస్ పైన తప్పకుండ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాల్య వివాహ నిరోధక చట్టం, ప్రొటెక్షన్ అఫ్ సెక్సువల్ ఆఫెన్సెస్ పై విస్తృతంగా తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్లూ కార్ట్ ఆగ్రో విషపు కోరల్లో నందికంది..!

పశువులు మృత్యువాత, ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు

- నిమ్మకు నీరెత్తిన పిసిబి

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నందికంది గ్రామంలో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న బ్లూ కార్ట్ ఆగ్రో పరిశ్రమ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతోంది. పరిశ్రమ నుంచి వెలువడుతున్న విషపూరిత పొగ, రసాయన వ్యర్థాల వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారు.?పరిశ్రమ వెనుక భాగంలో వదిలిన వ్యర్థాలతో ఒక పెద్ద విషపు చెరువులా తయారైంది. ఆ నీటిని తాగి, అక్కడ ఉన్న గడ్డిని తిని పలు పశువులు ప్రాణాలు కోల్పోయాయి. పోస్టుమార్టం నివేదికలో కూడా రసాయనాలు కలిసిన విషపు నీరు తాగడం వల్లే పశువులు చనిపోయాయి అని వైద్యాధికారులు స్పష్టం చేశారు. అయినా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై గ్రామస్తులు మండిపడుతున్నారు.రాత్రి వేళల్లో పరిశ్రమ వదులుతున్న ఘాటైన పొగ వల్ల చిన్నారులు, వృద్ధులు ఊపిరి ఆడక విలవిలలాడుతున్నారు. ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులతో ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతున్నారు. మరోవైపు వాల్టా చట్టాన్ని బొందపెడుతూ గుల్లేగూడెం చెరువు కట్టకు ఆనుకొని పదుల సంఖ్యలో అక్రమంగా బోర్ల ద్వారా నీటిని తోడేస్తున్నారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటి, గ్రామస్తులకు తాగునీరు కూడా లభించని పరిస్థితి నెలకొంది.“బ్లూ కార్ట్ ఆగ్రో కంపెనీ వల్ల మా గ్రామం నాశనమైపోతుంది. పశువులు చనిపోతున్నాయి, చిన్నపిల్లలకు శ్వాస ఆడటం లేదు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు.”?తక్షణమే స్పందించి బ్లూ కార్ట్ ఆగ్రో పరిశ్రమను సీజ్ చేయాలని, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నందికంది ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున జాతీయ రహదారి దిగ్బంధం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

పరిశ్రమ కాలుష్యంపై అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

కోహీర్ మండల స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహణ

జహీరాబాద్, అక్టోబర్ 31

(ప్రజా జ్యోతి న్యూస్)

కోహీర్ మండల స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను తేదీ 31 అక్టోబర్ 2026 నాడు సిడబ్ల్యూఎస్ఎన్ ఉపాధ్యాయుడు పండరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జాకీర్ హుస్సేన్ మండల విద్యాధి కారి పాల్గొన్నారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు మండల విద్యా అధికారి చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం నిర్వ హించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు, కోహీర్ మండలం లోని బీలాల్ పూర్ కాంప్లెక్స్ అడ్మినిస్ట్రేషన్ అధికారిణి సుచరిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీధర్నాథ్, పాఠశాల సిబ్బంది ఆసియాజ్మి, సాయి తేజ, ఉమేరా తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. దివ్యాంగి విద్యార్థులలో క్రీడా నైపుణ్యాలను గుర్తించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఈ క్రీడా పోటీలు నిర్వ హించడం జరిగింది. కార్యక్రమ ఏర్పాట్లలో పాఠశాల సిబ్బంది విశేష కృషి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

దివ్యాంగులకు శుభవార్త.. నవంబర్‌లో సదరం వైద్య శిబిరాలు

- యూడీఐడీ, సదరం సర్టిఫికెట్ల జారీ, పునరుద్ధరణకు ఏర్పాట్లు
- ప్రతి శిబిరానికి 200 స్లాట్లు కేటాయింపు
- ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకోవాలని అధికారుల సూచన

కల్హేర్, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి:

సంగారెడ్డి జిల్లాలోని దివ్యాంగుల సౌకర్యార్థం నవంబర్ 2026 నెలలో యూడీ(యు . డి ఐ. డి), సదరం సర్టిఫికెట్ల జారీతో పాటు గడువు ముగిసిన సర్టిఫికెట్ల పునరుద్ధరణకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నవంబర్ నెలలో 4, 6, 11, 13, 18, 20, 25, 27 తేదీల్లో మొత్తం ఎనిమిది శిబిరాలు నిర్వహించనున్నారు. ప్రతి శిబిరం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. ఒక్కో శిబిరానికి 200 స్లాట్ల చొప్పున మొత్తం 1,600 స్లాట్లు కేటాయించారు.

శిబిరాల తేదీలు:

- నవంబర్ 4 (బుధవారం)- నవంబర్ 6 (శుక్రవారం)- నవంబర్ 11 (బుధవారం)- నవంబర్ 13 (శుక్రవారం)- నవంబర్ 18 (బుధవారం)- నవంబర్ 20 (శుక్రవారం)- నవంబర్ 25 (బుధవారం)- నవంబర్ 27 (శుక్రవారం)

లబ్ధిదారులకు సూచనలు:

కొత్తగా యూడీఐడీ సర్టిఫికెట్ పొందాలన్నా, గడువు ముగిసిన సర్టిఫికెట్‌ను పునరుద్ధరించుకోవాలన్నా ముందుగా యూడీఐడీ పోర్టల్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలి. స్లాట్ బుకింగ్‌కు సంబంధించి ఫోన్ కాల్ లేదా సందేశం అందిన లబ్ధిదారులు మాత్రమే తమకు కేటాయించిన తేదీన శిబిరానికి హాజరుకావాలి.శిబిరానికి వచ్చేటప్పుడు యూడీఐడీ రిజిస్ట్రేషన్ రసీదు , ఆధార్ కార్డు, సంబంధిత వైద్య నివేదికలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో తప్పనిసరిగా తీసుకురావాలి. గడువు ముగిసిన యూడీఐడీ, సదరం సర్టిఫికెట్లను సకాలంలో పునరుద్ధరించుకోవాలని అధికారులు సూచించారు.కావున జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని



పత్రికా ప్రకటన
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి - సంగారెడ్డి జిల్లా

యు.డి.ఐ.డి. / సదరం సర్టిఫికెట్ల జారీ మరియు పునరుద్ధరణ వైద్య శిబిరాల షెడ్యూల్ - నవంబర్ 2026.

సంగారెడ్డి జిల్లాలోని దివ్యాంగుల సౌకర్యార్థం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి , సంగారెడ్డిలో నవంబర్-2026 నెలలో నిర్దేశించిన తేదీలలో యు.డి.ఐ.డి. (UDID) / సదరం సర్టిఫికెట్ల జారీ మరియు పునరుద్ధరణ కోసం వైద్య శిబిరాలు నిర్వహించబడతాయి. ఈ శిబిరాలు ప్రతి నిర్ణీత తేదీన ఉదయం **09:00 గంటల నుంచి** నిర్వహించబడతాయి. ప్రతి శిబిరానికి **200 స్లాట్లు** కేటాయించబడ్డాయి.

క్రమ సంఖ్య	యు.డి.ఐ.డి./ సదరం క్యాంపు తేదీలు	ప్రతి క్యాంపునకు కేటాయించిన స్లాట్ల సంఖ్య
1	04.11.2026 (బుధవారం)	200
2	06.11.2026 (శుక్రవారం)	200
3	11.11.2026 (బుధవారం)	200
4	13.11.2026 (శుక్రవారం)	200
5	18.11.2026 (బుధవారం)	200
6	20.11.2026 (శుక్రవారం)	200
7	25.11.2026 (బుధవారం)	200
8	27.11.2026 (శుక్రవారం)	200
	మొత్తం	1600

లబ్ధిదారులకు ముఖ్య సూచనలు:

1. యు.డి.ఐ.డి. పోర్టల్ ద్వారా కొత్తగా సర్టిఫికెట్ పొందేందుకు లేదా గడువు ముగిసిన సర్టిఫికెట్‌ను పునరుద్ధరించుకునేందుకు ముందుగా UDID నందు స్లాట్ బుక్ చేసుకోవాలి.
2. స్లాట్ బుకింగ్‌కు సంబంధించిన సమాచారం ఫోన్ కాల్ ద్వారా లేదా సందేశం ద్వారా అందిన లబ్ధిదారులు మాత్రమే, తమకు కేటాయించిన తేదీన శిబిరానికి హాజరుకావాలి.
3. శిబిరానికి వచ్చేటప్పుడు యు.డి.ఐ.డి. రిజిస్ట్రేషన్ రసీదు, ఆధార్ కార్డు, సంబంధిత వైద్య నివేదికలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో తప్పనిసరిగా తీసుకురావాలి.
4. గడువు ముగిసిన యు.డి.ఐ.డి. / సదరం సర్టిఫికెట్లను సకాలంలో పునరుద్ధరించుకోవాలని సంబంధిత లబ్ధిదారులకు సూచించడమైనది.

కావున, సంగారెడ్డి జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత తేదీన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సంగారెడ్డి నందు నిర్వహించే వైద్య శిబిరాలకు అవసరమైన పత్రాలతో హాజరుకావాలని విజ్ఞప్తి చేయడమైనది.

సూపరింటెండెంట్
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి
సంగారెడ్డి జిల్లా.

ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకుని, అవసరమైన పత్రాలతో నిర్ణీత తేదీల్లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సంగారెడ్డిలో జరిగే వైద్య శిబిరాలకు హాజరుకావాలని సూపరింటెండెంట్ విజ్ఞప్తి చేశారు.

వైభవంగా లింగ దీక్ష మహోత్సవాలు

- సిద్దేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు..
నేడు లక్ష పుష్పార్చన

జహీరాబాద్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి న్యూస్)

పట్టణంలోని సిద్దేశ్వరా లయంలో జంగమ సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లింగ దీక్ష మహోత్సవాలు వైభవంగా కొనసాగు తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం వేద మంత్రోచ్ఛరణల నడుమ అరుద్రోత్సవాలు, పూర్ణా హుతి కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో జరిపారు. ఈ సందర్భంగా స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కవితా దేవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. ఆలయ ఈవో శివ రుద్రప్ప, ఉత్సవ కమిటీ సభ్యులు, జంగమ సమాజం ప్రతినిధులు, మహిళలు, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు లక్ష పుష్పార్చన.

లింగ దీక్ష మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉజ్జయిని జగద్గురువుల ఆధ్వర్యంలో లక్ష పుష్పార్చన, రుద్రాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జగద్గురువుల ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

పేదలకు నాణ్యమైన వైద్యం అందించండి

- ఎంపీ రఘునందన్ రావు- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్ చెరు లో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి ఏర్పాటు కావడం సంతోషకరం
- ప్రాచీన్ గ్లోబల్ ఆసుపత్రి ప్రారంభోత్సవం

పటాన్ చెరు(ప్రజాజ్యోతి)

పటాన్ చెరు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సైతం నాణ్యమైన వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో మరిన్ని ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.శనివారం పటాన్ చెరు లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాచీన్ గ్లోబల్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి లు హాజరై..ఆసుపత్రిని ప్రారంభించి, అందుబాటులోకి తీసుకువచ్చిన ఆధునిక వైద్య సదుపాయాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పటాన్ చెరు పారిశ్రామికంగా, జనాభా పరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా కార్పొరేట్ స్థాయి ఆసుపత్రులు ఏర్పాటు కావడం శుభపరిణామమన్నారు. వైద్య సేవలు కేవలం ఆర్థిక స్థోమత కలిగిన వారికే పరిమితం కాకుండా పేదలకు కూడా అందుబాటులో ఉండాలని సూచించారు.ఆసుపత్రి యాజమాన్యం నాణ్యమైన వైద్య సేవలతో పాటు పేదలకు అందుబాటు ధరల్లో వైద్యం అందించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి పార్టీ నాయకురాలు గోదావరి, ఆసుపత్రి చైర్మన్ వెంకట్ ఆలపాటి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, పృథ్వీరాజ్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ఎఫెక్ట్.. తాగునీటి ఎద్దడిపై ముందస్తు కసరత్తు!

- డిసెంబర్ నుంచే మిషన్ భగీరథ నీటి కొరతపై ఆందోళన..
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు పురపాలక సంఘం ఏకగ్రీవ తీర్మానం
- అవసరమైన చోట్ల బోర్ల ఏర్పాటు..- చెత్త సేకరణకు ప్రైవేటు వ్యక్తులకు అనుమతి

అందోల్, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి):
రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి తాగునీటి సమస్య తలెత్తకుండా అందోల్--జోగిపేట పురపాలక సంఘం ఇప్పటి నుంచే అప్రమత్తమైంది. డిసెంబర్ 2026 నుంచి మిషన్ భగీరథ ద్వారా పట్టణానికి సరిపడా నీటి సరఫరా జరిగే అవకాశం లేకపోవచ్చున్న అంచనాల నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించింది. ఈ మేరకు శనివారం అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు:
రానున్న వేసవిలో పట్టణ ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి బోర్లు వేయించాలని సమావేశంలో నిర్ణయించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినా ప్రజలకు తాగునీరు అందించేలా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని సభ్యులు చర్చించారు. పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టి

పట్టణంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

పారిశుద్ధ్య నిర్వహణకు ప్రైవేటు సేవలు:
మరోవైపు పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైనంత మంది సిబ్బంది లేకపోవడంతో చెత్త సేకరణలో ఇబ్బందులు ఎదురవుతున్న అంశం సమావేశంలో చర్చకు వచ్చింది. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా ప్రైవేటు వ్యక్తులకు చెత్త సేకరణ బాధ్యతలు చేపట్టేందుకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు. పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ఈ విధానాన్ని అమలు చేయాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించడంతో పాటు పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే దిశగా పురపాలక సంఘం తీసుకున్న ఈ నిర్ణయాల అమలుపై పట్టణ ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఈ సమావేశంలో పురపాలక సంఘం చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి, కమిషనర్ సి.హెచ్.తిరుపతి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, ఏఈఈ శ్రీకాంత్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

దేశంలో పేదవాళ్లకు భూములు పంచిన ఘనత ఇందిరాగాంధీ ది

దేశ ప్రజల భద్రత కోసం క్లిష్ట పరిస్థితుల్లో తీసుకున్న నిర్ణయం వల్ల ఆమె తూటాలకు బలయ్యారు
ఇందిరమ్మ ఇచ్చిన భూములే నేటికి పేదలకు జీవనాధారం గా ఉన్నాయి
భూపంపిణీతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారు
ఓడీఎఫ్, బీడీఎల్, ఇక్రిశాట్ లాంటి గొప్ప సంస్థలను ఏర్పాటు చేసి సంగారెడ్డి జిల్లా అభివృద్ధి కి బాటలు వేశారు
మెదక్ ఎంపీ గా ప్రధాన మంత్రి హోదాలో ఈ ప్రాంతానికి విశేష సేవలందించారు
ఇందిరా గాంధీ బాటలోనే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నడుస్తున్నారు
సంగారెడ్డి లో ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమంలో జగ్గారెడ్డి

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:
ఇందిరాగాంధీ హయాంలో పేదలకు పంపిణీ చేసిన భూములే నేటికీ అనేక కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తున్నాయని జగ్గారెడ్డి అన్నారు. ఆ భూములను సాగుచేసుకుంటూ పేదలు జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ 42వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద ఆమెకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పేదలకు భూములు అందించి, వారికి ఆర్థిక భరోసా కల్పించడంలో ఇందిరాగాంధీది చారిత్రక పాత్ర అని కొనియాడారు. భూమిని పేద కుటుంబాల బతుకుదెరువుకు ఆధారంగా మార్చిన ఆమె కృషి మరువలేనిదన్నారు. బ్యాంకుల జాతీయీకరణతో సామాన్య ప్రజలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేశారని గుర్తుచేశారు.మెదక్ ఎంపీగా ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన ఇందిరాగాంధీకి సంగారెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. సంగారెడ్డిలో ఆమె పాల్గొన్న రెండు సభలను

గుర్తుచేశారు. ప్రధాని హోదాలో జిల్లా పరిషత్ సమావేశంలోనూ పాల్గొన్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో ఓడీఎఫ్‌తోపాటు బీడీఎల్ పరిశ్రమల ఏర్పాటుకు ఆమె చేసిన కృషిని ప్రస్తావించారు.దేశ భద్రత కోసం క్లిష్టమైన నిర్ణయాలు తీసుకున్న ఇందిరాగాంధీ 1984లో

తూటాలకు బలయ్యారని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ పాలన దేశ పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధికి పునాదులు వేసిందని పేర్కొన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్‌గాంధీ, తన నానమ్మ ఇందిరాగాంధీ ఆశయాల బాటలో ప్రజల కోసం పనిచేస్తున్నారని జగ్గారెడ్డి అన్నారు.